ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ),
MSME , Trademark , Food License (Fssai) ,
ISI License , RNI , Trust (12A-80G),
రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్,
న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ సోమవారం 27-10-2025 సంపుటి : 1 సంచిక :130 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-



## చిన్నటేకూరు బస్సు ప్రమాదంలో కీలక మలుపు

హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న ఈ ట్రావెల్స్ బస్సు కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్న టేకూరు వద్ద మంటల్లో దగ్ధమైంది. ఈ ప్రమాదంలో 19 మృతదేహాలను రికవర్ చేశామని, ఒకరి వివరాలు తెలియరాలేదని, తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నామని పోలీసులు తెలిపారు. తాజాగా కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెలుగుచూస్తున్నాయి.

2

## వైకాపా అక్రమాలన్నింటినీ బయటకు తీస్తాం



- జగన్ మోహన్‌రెడ్డి డేటా సెంటర్ అంటే ఏంటో కూడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా...
- రాజకీయాల కోసం రాష్ట్రాన్ని నాశనం చేశారని దుయ్యబట్టారు
- రాష్ట్రంలోని నాసిరకం బ్రాండ్లు అమ్మిన జగన్‌కు..
- మద్యం గురించి నీతులు మాట్లాడే అర్హత లేదు..
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాన్ని
- కూటమి నేతలు ఇప్పటి నుంచే సిద్ధం చేసుకోవాలి
- నియోజకవర్గాల సమస్యలపై త్వరలో సీఎంని కలవాలి
- మాజీ మంత్రులు పేర్ని నాని, జోగి రమేశ్‌ల విమర్శలను తిప్పి కొట్టాలి
- ప్రజలు జగన్‌ని నమ్మే పరిస్థితిలో లేరు..: మంత్రి కొల్లు రవీంద్ర

# దూసుకొస్తున్న... 'మొంథా' తుపాను..!!

## ఏపీకి వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది

మొంతా తుఫాను ముప్పు ముంచుకొస్తోంది.. బంగాళాఖాతంలో అల్పపీడనం తీవ్రంగా బలపడి వాయుగుండంగా మారిందని.. దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. ముఖ్యంగా ఏపీకి ఎక్కువగా ముప్పు ఉందని పేర్కొంది.. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. జాగ్రత్తగా ఉండలంటూ శనివారం ఐఎండీ ప్రకటన విడుదల చేసింది

- ఆంధ్రప్రదేశ్‌కి తుపాను ముప్పు పొంచి ఉంది
- రాష్ట్రంలో తీరం దాటే అవకాశం ఉంది
- అక్టోబర్ 26, 27, 28, 29 తేదీల్లో భారీ తుపాను ప్రభావం
- ఈ నెల 28న సాయంత్రం కాకినాడ సమీపంలో
- తీవ్రమైన తుపానుగా తీరం దాటే అవకాశం ఉంది
- గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి
- విశాఖపట్నం-తిరుపతి వరకూ దీని ప్రభావం ఉండనుంది
- హైదరాబాద్ సహా తెలంగాణలోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం
- దూర ప్రాంతాలకు వెళ్లే వారు ప్రయాణాలు మానుకోవాలి

2 లో



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌కి తుపాను ముప్పు పొంచి ఉంది. దూసుకొస్తున్న 'మొంథా' తుపాను.. రాష్ట్రంలో తీరం దాటే అవకాశం ఉంది. దీంతో ఏపీకి వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. అక్టోబర్ 26, 27, 28, 29 తేదీల్లో తుపాను చాలా ప్రభావం చూపిస్తుందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ నెల 28న సాయంత్రం కాకినాడ


## ఆస్ట్రేలియా పర్యటన..

# కొత్త భాగస్వామ్యాలపై నమ్మకం కుదిరింది..!!

- నాలుగు నగరాల పర్యటనలో విశ్వవిద్యాలయాల సందర్శన, పారిశ్రామికవేత్తలతో భేటీలు
- క్రీడలను శక్తిమంతమైన రంగంగా అభివృద్ధి చేసే అవకాశాలు విస్తారంగా ఉన్నాయి
- భారతదేశం 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు సాగుతోంది
- ఈ సమయంలో, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ శక్తి బలోపేతం కావడం కీలకం
- పర్యటన ఫలాలు త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రయోజనకరమైన భాగస్వామ్యాలుగా మారతాయి

ఏపీ మంత్రి నారా లోకేశ్

ఆస్ట్రేలియాలో 7 రోజుల పర్యటనతో.. ఆంధ్రప్రదేశ్ ప్రగతి దిశగా కొత్త భాగస్వామ్యాలపై నమ్మకం కుదిరిందని ఏపీ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. నాలుగు నగరాల పర్యటనలో విశ్వవిద్యాలయాల సందర్శన, పారిశ్రామిక వేత్తలతో భేటీలు జరిగాయని తెలిపారు. క్రీడలను శక్తిమంతమైన రంగంగా అభివృద్ధి చేసే అవకాశాలు విస్తారంగా ఉన్నాయన్నారు. భారతదేశం 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు సాగుతోందని చెప్పారు. ఈ సమయంలో, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ శక్తి బలోపేతం కావడం కీలకమని పేర్కొన్నారు. ఈ పర్యటన ఫలాలు త్వరలోనే ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రయోజనకరమైన భాగస్వామ్యాలుగా మారతాయని లోకేశ్ ఆకాంక్షించారు.





## 30 కోట్ల మంది ఎల్ఐసీ పాలసీదారుల సేవింగ్స్ దుర్వినియోగం

### కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆరోపణలు చేసింది

- ఎల్ఐసీతో అదానీ గ్రూప్‌లో బలవంతంగా పెట్టుబడులు
- పార్లమెంట్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీతో దర్యాప్తు జరిపించాలి
- ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం లేదా అదానీ గ్రూప్ నుంచి ఎటువంటి స్పందన రాలేదు

**ఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం 30 కోట్ల మంది లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ పాలసీదారుల సేవింగ్స్‌ను దుర్వినియోగం చేసిందని కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్‌నకు ప్రయోజనం చేకూర్చేందుకు సామాన్య పౌరుల జీవితకాల సేవింగ్స్‌ను కేంద్రం దుర్వినియోగం చేసిందని మండిపడింది. ఎల్ఐసీతో అదానీ గ్రూప్‌లో బలవంతంగా పెట్టుబడులు పెట్టించారని ఆరోపిస్తూ.. దీనిపై పార్లమెంట్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీతో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేసింది. అయితే ఈ ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం లేదా అదానీ గ్రూప్ నుంచి ఎటువంటి స్పందన రాలేదు. "30 కోట్ల మంది ఎల్ఐసీ పాలసీదారుల పొదుపు మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం అదానీ గ్రూప్‌లో పెట్టుబడులుగా పెట్టించి.. ఎలా దుర్వినియోగం చేసిందనే విషయానికి సంబంధించిన పలు విషయాలు ఇప్పుడే వెలుగులోకి వచ్చాయి. 2025 మేలో వివిధ అదానీ గ్రూప్ కంపెనీలలో సుమారు రూ.33 వేలకోట్ల ఎల్ఐసీ నిధులను పెట్టుబడి పెట్టడానికి భారత అధికారులు ప్రతిపాదనను రూపొం దించి, ముందుకు తీసుకెళ్లారని అంతర్గత పత్రాలు వెల్లడిస్తున్నాయి" అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్

..2వ పేజీలో

# ఈ దశాబ్దం మోదీదే..!!

## ఎన్డీయే ప్రగతిశీల ప్రభుత్వం

### భారత్‌లో ఎంతో ఆసక్తిని కలిగించే అంశాలు చోటుచేసుకుంటున్నాయి

- త్వరలో జరగబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం
- బిహార్ సీఎం నీతీశ్ కుమార్, అధికార కూటమి అభ్యర్థుల తరపున ప్రచారం చేస్తా..
- కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం సామాన్యుల సాధికారతే లక్ష్యంగా సంస్కరణలు తీసుకువస్తుంది
- ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం..
- అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ఎన్నికల హామీ..'సూపర్ సిక్స్'ను విజయవంతంగా అమలు చేస్తోంది
- ప్రధాని మోదీ 2000 సంవత్సరం నుంచి రాజకీయాల్లో ఉన్నారు
- ఆయన ఎన్నికల్లో విజయం సాధిస్తూనే ఉంటారు.. గతంలో ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు
- 2014 నుంచి 11 ఏళ్లుగా ప్రధానిగా కొనసాగుతున్నారు..మరో నాలుగు సంవత్సరాలు ఆయనే ఉంటారు
- ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెంచేందుకు పలువురు వ్యాపారవేత్తలతో భేటీ అయ్యారు
- వచ్చే నెలలో విశాఖపట్నంలో జరిగే సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌లో పాల్గొనాలని ఆహ్వానం..
- గత 15 నెలల్లో తమ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు సేకరించింది..
- మరో రూ.5లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం : ఏపీ సీఎం చంద్రబాబు

ఈ దశాబ్దం మోదీదే అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. ఎన్డీయే ప్రగతిశీల ప్రభుత్వమని కొనియాడారు. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో భాగంగా వ్యాఖ్యలు చేశారు. త్వరలో జరగబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తంచేశారు. బిహార్ సీఎం నీతీశ్ కుమార్, అధికార కూటమి అభ్యర్థుల తరఫున ప్రచారం చేస్తానని వెల్లడించారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం సామాన్యుల సాధికారతే లక్ష్యంగా సంస్కరణలు తీసుకువస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ఎన్నికల హామీ 'సూపర్ సిక్స్'ను విజయవంతంగా అమలు చేస్తోందని వెల్లడించారు. "భారత్‌లో ఎంతో ఆసక్తిని కలిగించే అంశాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రధాని మోదీ 2000 సంవత్సరం నుంచి రాజకీయాల్లో ఉన్నారు. ఆయన ఎల్లప్పుడూ ఎన్నికల్లో విజయం సాధిస్తూనే ఉంటారు. గతంలో ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2014 నుంచి 11 ఏళ్లుగా ప్రధానిగా కొనసాగుతున్నారు. మరో నాలుగు సంవత్సరాలు ఆయనే ఉంటారు. ఈ దశాబ్దం మోదీదే. అంటే ఆటోమెటిగ్గా భారతీయులదే" అని చంద్రబాబు వెల్లడించారు. ఇటీవల కేంద్రం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలపై చంద్రబాబు మాట్లాడారు. వాటివల్ల ప్రజల సేవింగ్స్ పెరుగుతాయని తెలిపారు. ఎంఎస్ఎంఈ రంగం, ఇతర వ్యాపారవేత్తలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఏ దేశ తలసరి ఆదాయంలోనైనా ఆ దేశంలో నివసించే భారతీయులదే ఆధిపత్యం అని ప్రస్తుతం దుబాయ్ పర్యటనలో ఉన్న ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెంచేందుకు పలువురు వ్యాపారవేత్తలతో భేటీ అయ్యారు. వచ్చే నెలలో విశాఖపట్నంలో జరిగే సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌లో పాల్గొనాలని ఆహ్వానించారు. వచ్చే నెలలో ఆర్సెలార్‌మిత్తల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్‌కు ఆంధ్రాలో శంకుస్థాపన జరగనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ, వ్యవసాయం, ఉద్యానరంగం, లాజిస్టిక్స్, రాజధాని నగరం అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు అపార అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 750 వరకు సేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నామంటూ



..2వ పేజీలో

# 30 కోట్ల మంది ఎల్ఐసీ పాలసీదారుల

# సేవింగ్స్ దుర్వినియోగం

**(మొదటిపేజి తరువాయి)** పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఓ ప్రైవేటు సంస్థను సమస్యల నుంచి బయట పడేసేందుకు ఎల్ఐసీ నిధులను వినియోగించడానికి ఆర్థిక మంత్రిత్వశాఖ, నీతి ఆయోగ్‌లకు ఏ అధికారం ఉందని ఆయన ప్రశ్నించారు. 2024 సెప్టెంబర్‌లో అమెరికాలో గౌతమ్ అదానీ, అతడి సహచరులు అధికారులకు లంచాలు ఇవ్వజూపడమే గాక.. ఆ కంపెనీ గురించి ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి వారి నుంచి నిధుల సేకరణకు పాల్పడినట్లు అభియోగం మోపడంతో అమెరికాలో వారిపై కేసు నమోదైన విషయాన్ని జైరాం



రమేశ్ గుర్తు చేశారు. ఆ సమయంలో కేవలం నాలుగు గంటల ట్రేడింగ్‌లో ఎల్ఐసీ రూ.7,850 కోట్ల నష్టాన్ని చవిచూసిందని జైరాం రమేశ్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రజాధనాన్ని వారి మిత్రులకు పంచడం వల్లే అప్పట్లో ఈ సమస్య తలెత్తిందన్నారు. అదానీ గ్రూప్ ప్రయోజనం కోసమే విమానాశ్రయాలు ఓడరేవులు వంటి కీలకమైన మౌలిక సదుపాయాల ఆస్తులను కేంద్రం ప్రైవేటీకరించిందని ఆరోపించారు. అంతేకాకుండా విదేశాల్లో అదానీ గ్రూప్‌నకు కాంట్రాక్టులు ఇప్పించడానికి దౌత్య వనరులను కూడా దుర్వినియోగం చేశారని ఆరోపించారు.

## ఈ దశాబ్దం మోదీదే..!!

**(మొదటిపేజి తరువాయి)** రియల్ టైమ్ గవర్నెన్స్ గురించి పేర్కొన్నారు. అలాగే తెలుగు కమ్యూనిటీ గురించి మాట్లాడుతూ.. భవిష్యత్‌లో ఒకరోజు ఈ గ్రహంపై అత్యంత ప్రభావవంతమైన సమాజంగా తెలుగు కమ్యూనిటీ నిలుస్తుందని, ఆ దిశగా ప్రణాళికలు చేస్తున్నామని వెల్లడించారు. గత 15 నెలల్లో తమ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు సేకరించిందని, మరో రూ.5లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

## దూసుకొస్తున్న 'మొంథా' తుపాను..!!

**(మొదటిపేజి తరువాయి)** సమీపంలో తీవ్రమైన తుపానుగా తీరం దాటే అవకాశం ఉందని అమరావతి వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. విశాఖపట్నం-తిరుపతి వరకూ దీని ప్రభావం ఉండనుంది. హైదరాబాద్ సహా తెలంగాణలోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఏపీలోని తీర ప్రాంత జిల్లాల్లో ఉన్న విద్యా సంస్థలకు 28, 29 తేదీల్లో సెలవు ప్రకటించాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. దూర ప్రాంతాలకు వెళ్లే వారు ప్రయాణాలు మానుకోవాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు కురవనుండటంతో మచిలీపట్నం, దివిసీమ, విజయవాడ, గుంటూరు, ఏలూరు, గోదావరి జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## వైకాపా అక్రమాలన్నింటినీ బయటకు తీస్తాం

**జగన్ మోహన్‌రెడ్డి డేటా సెంటర్ అంటే ఏంటో కూడా**
**తెలియకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా...**
**రాజకీయాల కోసం రాష్ట్రాన్ని నాశనం చేశారని దుయ్యబట్టారు**
**రాష్ట్రంలోని నాసిరకం బ్రాండ్లు అమ్మిన జగన్‌కు..**
**మద్యం గురించి నీతులు మాట్లాడే అర్హత లేదు..**
**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాన్ని**
**కూటమి నేతలు ఇప్పటి నుంచే సిద్ధం చేసుకోవాలి**
**నియోజకవర్గాల సమస్యలపై త్వరలో సీఎంని కలవాలి**
**మాజీ మంత్రులు పేర్ని నాని, జోగి రమేశ్‌ల విమర్శలను తిప్పి కొట్టాలి**
**ప్రజలు జగన్‌ని నమ్మే పరిస్థితిలో లేరు..: మంత్రి కొల్లు రవీంద్ర**

**విజయవాడ:** వైకాపా అక్రమాలన్నింటినీ బయటకు తీస్తామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. జగన్ మోహన్‌రెడ్డి డేటా సెంటర్ అంటే ఏంటో కూడా తెలియకుండా



మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాజకీయాల కోసం రాష్ట్రాన్ని నాశనం చేశారని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని నాసిరకం బ్రాండ్లు అమ్మిన జగన్‌కు.. మద్యం గురించి నీతులు మాట్లాడే అర్హత లేదని తేల్చి చెప్పారు. విజయవాడలో ఉమ్మడి కృష్ణా జిల్లా కూటమినేతల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలు అజెండాగా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాన్ని కూటమి నేతలు ఇప్పటి నుంచే సిద్ధం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గాల సమస్యలపై త్వరలో సీఎంని కలవాలని నిర్ణయించినట్లు తెలిపారు. మాజీ మంత్రులు పేర్ని నాని, జోగి రమేశ్‌ల విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలన్నారు. ప్రజలు జగన్‌ని నమ్మే పరిస్థితిలో లేరని కొల్లు అన్నారు. కుటుంబంలో వచ్చినట్లే పార్టీలోనూ చిన్న చిన్న గొడవలు రావడం సహజమని, తిరువూరు విషయాన్ని ముఖ్యమంత్రి చూసుకుంటారని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

### చిన్నటేకూరు బస్సు ప్రమాదంలో

## కీలక మలుపు

**హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న ఈ ట్రావెల్స్ బస్సు కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్న టేకూరు వద్ద మంటల్లో దగ్ధమైంది. ఈ ప్రమాదంలో 19 మృతదేహాలను**



**రికవర్ చేశామని, ఒకరి వివరాలు తెలియరాలేదని, తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నామని పోలీసులు తెలిపారు. తాజాగా కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెలుగుచూస్తున్నాయి.**

చిన్నటేకూరు బస్సు ప్రమాదం కేసు కీలక మలుపు తిరిగింది. బైక్, బస్సు ప్రమాదం రెండు వేర్వేరు ఘటనలుగా గుర్తించారు పోలీసులు. కావేరి బస్సు ఢీకొట్టడానికి ముందే బైక్ ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బైక్ మీద శివశంకర్, ఎర్రిస్వామి ఉన్నారు. వారు ప్రయాణిస్తున్న బైక్ డివైడర్‌ని ఢీకొట్టి రోడ్డుపై పడింది. ప్రమాదంలో తలకు తీవ్రగాయమై రోడ్డుపైనే శివశంకర్ స్పాట్‌లోనే చనిపోయాడు. బైక్‌పై వెనుక ఉన్న ఎర్రిస్వామికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం తర్వాత ఎర్రిస్వామి బైక్‌ను పక్కకు లాగేందుకు యత్నించాడు. అదేసమయంలో బైక్‌ను %ఎ%.కావేరి బస్సు ఢీకొట్టింది. ఆపై కొంతదూరం వరకు ఈడ్చుకెళ్లడంతో.. మంటలు చెలరేగాయి. మంటలు తీవ్రమై కొంత సమయంలోనే బస్సు అంతా తగలబడిపోయింది. పోలీసుల విచారణలో ఎర్రిస్వామి ఈ వివరాలు వెల్లడించాడు. ఎర్రిస్వామి స్టేట్‌మెంట్ ఆధారంగా తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

## లారీ-ఆర్టీసీ బస్సు ఢీ..

### 8 మందికి గాయాలు

దాచేపల్లి: పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం శ్రీనగర్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ-తెలంగాణ ఆర్టీసీ బస్సు ఢీ కొన్న ఘటనలో 8 మందికి స్వల్ప గాయాలయ్యాయి. బస్సు



మిర్యాలగూడ నుంచి దాచేపల్లికి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులో 45 మంది ప్రయాణికులు ఉన్నారు. ఘటనాస్థలికి చేరుకున్న దాచేపల్లి పోలీసులు, క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

## సైక్లోన్ ఎఫెక్ట్.. ఆ జిల్లాల్లో రెండ్రోజుల పాటు స్కూల్స్, కాలేజీలకు సెలవులు!

**మొంథా తుఫాన్ ఎఫెక్ట్‌తో రెండు తెలుగు రాష్ట్రాల్లో గత రెండ్రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్రంగా బలపడి వాయుగుండంగా మారడంతో ఈ వర్షాలు మరింత తీవ్రతరం అయ్యారు. దీంతో ఏపీలోని పలు జిల్లాలకు వాతావరణ రెడ్ అలర్ట్ జారీ చేసింది.**

ఏపీకి వాతావరణశాఖ అధికారులు కీలక హెచ్చరికలు జారీ చేశారు. రాష్ట్రానికి మొంథా తుఫాన్ ముప్పు పొంచి ఉందని వెల్లడించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్రంగా బలపడి వాయుగుండంగా మారింది. ఈ వాయుగుండం తుఫాన్‌గా మారి వాయువ్యదిశలో కదులుతూ మరింత బలపడి 28 అక్టోబర్ ఉదయానికి తీవ్ర తుఫానుగా మారే అవకాశం ఉంది. తదుపరి ఈ తీవ్ర తుఫాను ఉత్తర వాయు దిశలో కదిలి కోస్తా ఆంధ్ర తీరాన్ని మచిలీపట్నం కళింగపట్నం మధ్యలో కాకినాడకు సమీపంలో 28 అక్టోబర్ సాయంత్రానికి తీవ్ర తుఫానుగా తీరాన్ని దాటే అవకాశం ఉంది. ఈ తీవ్ర తుఫాను తీరం దాటే సమయంలో ఈదురు గాలుల వేగము గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వరకు చేరే అవకాశం ఉంది. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం.. శనివారం నుంచి రానున్న నాలుగు రోజుల పాటు



రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురువనున్నాయి. ఈ నేపథ్యంలో వాతవారణ శాఖ రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. వాతావరణ శాఖ హెచ్చరికలతో తీర ప్రాంత జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, నెల్లూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి వంటి జిల్లాల్లో స్కూళ్లు, కాలేజీలకు అధికారులు సెలవులు ఇవ్వాలని సూచించారు. ఈ తుఫాన్ కారణంగా ఇటు తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. శని, ఆది వారాల్లో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉండటగా. సోమవారం రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

## తప్పిన పెను ప్రమాదం..

### స్కూల్ బస్సుపై తెగిపడిన విద్యుత్ తీగ..

**కర్నూలు బస్సు ప్రమాద ఘటన మరువక ముందే తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాలో మరో ఘటన వెలుగు చూసింది. సదాశివపేట పట్టణంలో ఓ ప్రైవేటు స్కూల్ బస్సుకి పెను ప్రమాదం తప్పింది. బస్సు స్కూల్‌కు వెళ్తుండగా ఒక్కసారిగా విద్యుత్ వైర్ తెగి బస్సుపై పడింది. గమనించిన డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రమాదం తప్పింది.**

కర్నూలు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద దానికి గుర్తై 20 మంది ప్రయాణికులు మరణించిన ఘటన మరువక ముందే తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాలో మరో ఘటన వెలుగు చూసింది. సదాశివపేట పట్టణంలో ఓ ప్రైవేటు స్కూల్ బస్సుకి పెను ప్రమాదం తప్పింది. స్థానికంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలకు చెందిన బస్సు.. విద్యార్థులను ఎక్కించుకునేందుకు పట్టణానికి వచ్చింది. విద్యా




ర్థులను తీసుకొని స్కూల్‌కు వెళ్లేందుకు బయల్దేరింది. మార్గ మధ్యలో ఒక విద్యుత్ తీగ తెగి విద్యార్థులతో వెళ్తున్న స్కూల్ బస్సుపై పడింది. గమనించిన బస్సు డ్రైవర్ అప్రమత్తమై వెంటనే బస్సును పక్కకు ఆపేశాడు. బస్సులోంచి విద్యార్థులనంతా కిందకు దించాడు. గమనించిన స్థానికులు కూడా డ్రైవర్‌కు సహాయం చేసి విద్యార్థులను బస్సుకు దూరంగా తీసుకెళ్లారు. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థుల సురక్షితంగా బయటపడ్డారు. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపి వేసి బస్సుపై పడిన కరెంటు వైర్‌ను తొలగించారు. మరోవైపు విద్యుత్ తీగలు బస్సుపై తెగిపడని దృశ్యాలు స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలో రికార్డు అయ్యారు. దీంతో ఈప్రమాదానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇదిలా ఉండగా విద్యుత్ తీగలు బస్సులో తెగిపడడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఒక్క రోజులోనే దిమ్మతిరిగే షాక్..

### మళ్లీ భారీగా పెరిగిన బంగారం ధరలు..

**ఇటీవలి కాలంలో బంగారం ధర రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేసింది. ఈ క్రమంలోనే.. అంతర్జాతీయంగా బంగారం ఔన్స్ ధర తగ్గడంతో దేశీయంగా కూడా బంగారం ధర తగ్గుతూ వస్తోంది.. గత ఐదు రోజుల నుంచి తగ్గుతూ వచ్చిన బంగారం ధర మళ్లీ పెరిగింది..**



ఇటీవలి కాలంలో బంగారం ధర రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేసింది. ఈ క్రమంలోనే.. అంతర్జాతీయంగా బంగారం ఔన్స్ ధర తగ్గడంతో దేశీయంగా కూడా బంగారం ధర తగ్గుతూ వస్తోంది.. గత ఐదు రోజుల నుంచి తగ్గుతూ వచ్చిన బంగారం ధర మళ్లీ పెరిగింది.. శనివారం 24 క్యారెట్ల బంగారం పది గ్రాములపై రూ.1,250 మేర ధర పెరిగింది. ఇటీవల రూ.1.30 లక్షలు దాటిన బంగారం ధరలు ఇప్పుడు రూ.1.24 లక్షలకు దిగొచ్చాయి. దీపావళి తర్వాత ధరల్లో ఊహించని మార్పులు కనిపిస్తున్నాయనుకున్న తరుణంలో మళ్లీ బంగారం ధరలు పెరగడం చర్చనీయాంశంగా మారింది. కాగా.. వెండి ధర శనివారం స్థిరంగా కొనసాగుతోంది. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. శనివారం (అక్టోబర్ 25 2025) దేశీయంగా బంగారం, వెండి రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి.. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములు రూ.1,250 పెరిగి.. రూ.1,25,620 గా ఉంది. 22 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాములు రూ.1,150 పెరిగి.. రూ.1,15,150 గా ఉంది. వెండి కిలో రూ.1,55,000 లుగా ఉంది.. తెలుగు రాష్ట్రాల్లో, ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఇలా.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,25,620 ఉంటే.. 22 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.1,15,150 గా ఉంది.. కిలో వెండి ధర రూ.1,70,000 లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ పది గ్రాముల ధర రూ.1,25,620, 22 క్యారెట్ల ధర రూ.1,15,150 గా ఉంది.. కిలో వెండి ధర రూ.1,70,000లుగా ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రా ధర రూ.1,25,770, 22 క్యారెట్లు రూ.1,15,300 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,55,000లుగా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,25,620, 22 క్యారెట్లు రూ.1,15,150 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,55,000 లుగా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,25,450, 22 క్యారెట్ల ధర రూ.1,15,000 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,70,000లుగా ఉంది. కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

## మాది స్వతంత్ర నిర్ణయం.. ఎవరి ఒత్తిళ్లూ లేవు: LIC

**ఢిల్లీ:** అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడులపై ప్రభుత్వరంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ క్లారిటీ ఇచ్చింది. పెట్టుబడులపై తమది స్వతంత్ర నిర్ణయమని, ఇందులో ఎవరి ఒత్తిళ్లూ లేవని స్పష్టంచేసింది. అదానీ గ్రూప్ కంపెనీల్లో ఎల్ఐసీ పెట్టుబడుల వెనుక ప్రభుత్వ హస్తం ఉందంటూ వాషింగ్టన్ పోస్ట్ చేసిన ఆరోపణల నేపథ్యంలో ఎల్ఐసీ ఈ మేరకు వివరణ ఇచ్చింది. ఈ




మేరకు ఎక్స్‌లో శనివారం ఓ పోస్ట్ పెట్టింది. ఓవైపు అప్పులు, మరోవైపు అమెరికా సంస్థల నుంచి ఒత్తిళ్లు ఎదుర్కొంటున్న వేళ ఈ ఏడాది మొదట్లో అదానీ గ్రూప్ కంపెనీల్లో ఎల్ఐసీ పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టిందంటూ వాషింగ్టన్ పోస్ట్ తాజాగా ఓ కథనం వెలువరించింది. ప్రభుత్వ అధికారుల నుంచి ప్రణాళిక మేరకే ఎల్ఐసీ భారీ మొత్తంలో పెట్టుబడులు పెట్టిందంటూ ఆరోపించింది. దీనిపై తాజాగా ఎల్ఐసీ స్పందిస్తూ.. ఆరోపణలు నిరాధారమని పేర్కొంది. పెట్టుబడులపై తమదే తుది నిర్ణయమని తెలిపింది. ఇందులో ఆర్థిక మంత్రిత్వ శాఖ గానీ, ఇతర శాఖల ప్రమేయం గానీ లేదని స్పష్టంచేసింది. ఎల్ఐసీ బోర్డు ఆమోదించిన విధానాల అనుసరించి పెట్టుబడులపై స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటామని ఎల్ఐసీ పేర్కొంది. వాటాదారుల ప్రయోజనాలకు అనుగుణంగా అత్యుత్తమ ప్రమాణాలు ఎల్ఐసీ పాటిస్తూ వస్తోందని, అలాంటి సంస్థపై బురద చల్లే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికింది. జీవిత బీమా కంపెనీ అయిన ఎల్ఐసీకి దేశంలోని టాప్-500 కంపెనీల్లో పెట్టుబడులు ఉన్నాయి. 2014లో ఈ మొత్తం రూ.1.56 లక్షల కోట్లు ఉండగా.. ఈ మొత్తం రూ.15.6 లక్షల కోట్లకు పెరిగింది. అంటే గడిచిన పదేళ్లలో 10 రెట్లు పెరిగింది. ఒక్క అదానీనే కాదు రిలయన్స్, ఐటీసీ, టాటా గ్రూపు కంపెనీల్లోనూ ఎల్ఐసీకి పెద్ద మొత్తంలో వాటాలు ఉన్నాయి. అదానీ గ్రూపులో 4 శాతం వాటా (రూ.60 వేల కోట్ల పెట్టుబడి) ఉండగా.. రిలయన్స్‌లో 6.94 శాతం వాటా (రూ.1.34 లక్షల కోట్లు)టీ ఐటీసీలో 15.86 శాతం (రూ.82,800 కోట్లు)టీ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో 4.89 శాతం (రూ.64,725 కోట్లు)టీ ఎస్‌బీఐలో 9.50 శాతం (రూ.79,361 కోట్లు) పెట్టుబడులు ఉన్నాయి. టాటా గ్రూప్‌నకు చెందిన ప్రముఖ ఐటీ సేవల సంస్థ ఒక్క టీసీఎస్‌లోనే 5.02 శాతానికి సమానమైన రూ.5.7 లక్షల కోట్ల పెట్టుబడులు ఎల్ఐసీకి ఉన్నాయి.

## తుపాన్లతో ఉపాధి కోల్పోయిన భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి సిఐటీయు

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 26, గాయత్రి వార్తలు:**



వరుస తుపానుల ప్రభావంతో జీవనోపాధి కోల్పోతున్న భవన నిర్మాణ రంగ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య విజ్ఞప్తి చేశారు.

ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని భవన నిర్మాణ కార్మికులందరికీ నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, రూ.5 వేల భృతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

తుపాన్ల కారణంగా దెబ్బతిన్న కార్మికుల గృహాలను పరిశీలించి, మరమ్మత్తులకు తగిన నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

## పాలకమండలి సభ్యురాలిని ఘనంగా సన్మానించిన రమణ.

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం**




శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి పాలకమండలి సభ్యురాలిగా ఎన్నికైన పెనగలూరు హేమావతి ఆదివారం నాడు ఆలయంలోని అంజిఅంజి వినాయక స్వామి సన్నిధిలో పాలకమండలి సభ్యురాలిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ప్రమాణస్వీకారం అనంతరం ఆమెను కడప జిల్లా తెలుగుదేశం పార్టీ బి.సి సెల్ అధ్యక్షుడు రమణ మర్యాదపూర్వకంగా కలిసి పూల మాలతో హేమవతి దంపతులను ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆమె కృషిని గుర్తించిన కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డి మరియు జిల్లా అధ్యక్షుడు రెడ్డప్పగారి శ్రీ నివాసులు రెడ్డి, భాజాపా నాయకుడు రవి ఆశీస్సులతో శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి పాలకమండలి సభ్యురాలిగా కూటమి ప్రభుత్వం ద్వారా అవకాశం కల్పించారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు వాటంతటవే వస్తాయని హేమవతి ని చుస్తే తెలుస్తుందని రమణ తెలిపారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ



**కావలి: గాయత్రి వార్తలు కిషోర్ రిపోర్టర్ దాసరి**

కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కావలి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో కోటిసంతకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు

## తహాశిల్దార్ కార్యాలయం పరిస్థితులు సమీక్షించిన జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ట్రైనీ కలెక్టర్

**ఉరుస్తున్న భవనంపై కలెక్టర్ దృష్టి**
**తాత్కాలిక మార్పుకు ఆదేశాలు**

**తొట్టంబేడు ,అక్టోబర్ 26, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్**



ఆదివారం మధ్యాహ్నం శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని తొట్టంబేడు తహశిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశి లతో కలిసి పరిశీలించారు.

తహశిల్దార్ కార్యాలయం పూర్తిగా ఉరుస్తున్న నేపథ్యంలో, ఆ కార్యాలయ భవనాన్ని సమీపంలోని సమగ్ర శిశు పథక కార్యాలయంలోకి తాత్కాలికంగా మార్పు చేసి కార్యకలాపాలు కొనసాగించాలి అని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక తహశిల్దార్ భారతి, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ రాజాబాబు





- తుఫాన్ ఎదుర్కొనేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ రాజా బాబు

**గాయత్రి వార్తలు:**

తుఫాను ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధమై ఉందని కలెక్టర్ శ్రీ.పి.రాజాబాబు చెప్పారు. జాయింట్ కలెక్టర్ శ్రీ.ఆర్ గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ. బి.చిన ఓబులేసుతో కలిసి శనివారం ప్రకాశం భవనంలో ఆయన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుత భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా తీసుకున్న చర్యలతో పాటు, వచ్చేవారం జిల్లా పైన మంతా తఫాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో జిల్లా యంత్రాంగాన్ని సన్నద్ధం చేస్తున్న తీరును ఆయన వివరించారు.

గత నాలుగు రోజులుగా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలను యంత్రాంగం సమర్థంగా ఎదుర్కొన్నట్లు చెప్పారు. భారీవర్ష ప్రభావిత ఆరు ఆవాస ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత కేంద్రాలకు తరలించామన్నారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు. మరోవైపు, మంతా తుఫాను ప్రభావం ఈనెల 27, 28, 29 తేదీలలో ప్రకాశం జిల్లాపైనా ఉంటుందనే హెచ్చరికల దృష్ట్యా మూడంచెల ప్రణాళికతో జిల్లా యంత్రాంగం వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. తుఫానుకు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్త చర్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, ప్రభావిత ప్రాంతాలను గుర్తిస్తున్నామని చెప్పారు. అదేవిధంగా తుఫాను సమయంలో ప్రజలకు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలియజేస్తూ సహాయక చర్యలు చేపట్టే జిల్లా యంత్రాంగానికి సహకరించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తుఫాను సమయంలో ప్రజలెవరూ ఇళ్లలో నుంచి బయటకు రావద్దని కలెక్టర్ కోరారు. తుఫాను తర్వాత పరిస్థితిని సత్వరమే పూర్వస్థితికి తీసుకువచ్చేలా అవసరమైన చర్యలను ముమ్మరంగా చేపట్టేలా కావాల్సిన సామగ్రిని, మానవ వనరులను పూర్తిస్థాయిలో సమకూర్చుకునేలా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఎలాంటి పరిస్థితి ఎదురైనా సమర్థంగా ఎదుర్కొనేలా క్షేత్రస్థాయి సిబ్బంది మొదలు, జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం మొత్తం సన్నద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.

### కమాండ్ కంట్రోల్ సెంటర్లు

ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తినా తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చేలా జిల్లాస్థాయిలో కలెక్టర్ కార్యాలయంతో పాటు డివిజన్ కేంద్రాలలోనూ, మండల స్థాయిలోనూ ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్లో 1077 టోల్ ఫ్రీ నంబరుతో కంట్రోల్ రూమును ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా విద్యుత్తు శాఖ తరపున కూడా 9440817491 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా డివిజన్లో స్థాయిలో కనిగిరి ( 7893208093), మార్కాపురం ( 9985733999), ఒంగోలు ( 9281034437)లో కూడా కమాండ్ కంట్రోల్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. వీటిలో ఏ కేంద్రానికి ఫోన్ చేసినా మొత్తం సమాచారం క్షేత్రస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులకు చేరేలా ఏర్పాటు చేశామన్నారు. ఆ సమస్యను సత్వరమే పరిష్కరించేలా వివిధ శాఖల సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

### బాధితులకు పరిహారం

ప్రస్తుత భారీ వర్షాల దృష్ట్యా సముద్రంలో వేటకు వెళ్లకుండా మత్స్యకారులను అప్రమత్తం చేశామని, దీని ద్వారా తమ జీవనోపాధి కోల్పోతున్నట్లు వారు చెప్పారని కలెక్టర్ వివరించారు. ఇలాంటి ఐదు వేల కుటుంబాలను గుర్తించామన్నారు. అదేవిధంగా లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు కూడా ఇబ్బంది పడినట్లు ఆయన తెలిపారు. వీరికి అవసరమైన ఆర్థిక సహాయం చేస్తామన్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు చెప్పారు.

### రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి

జిల్లాలో రెవెన్యూ సమస్యలపైన ' మీకోసం ' కార్యక్రమములో అధిక అర్జీలు వస్తున్నట్లు గుర్తించామని కలెక్టర్ చెప్పారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ఆన్లైన్లో అక్రమాలకు పాల్పడినట్లు నిర్ధారణ కావడంతోనే కనిగిరి తహసిల్దారును సస్పెండ్ చేశామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.


# మాపై వస్తున్న ఆరోపణలన్ని తప్పుడు ఆరోపణలు

- భూమి మాదే సమస్యపై సెప్టెంబర్ లోనే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశాము
- గుదే కుటుంబానికి చెందిన భూమి మక్కెన వారికీ ఎలా వస్తుంది
- మీడియాకు నిజా నిజాలు వివరించిన గుదే వెంకటేశ్వర్లు

**గాయత్రి వార్తలు:**

పచ్చవ మరియు గుదే కుటుంబాలకు చెందిన భూమి మక్కెన వాళ్లకు ఎలా వచ్చాయో విచారించి తగు చర్యలు తీసుకోవాలని గుదే సునీత తండ్రి వెంకటేశ్వర్లుమీడియాను కోరారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం దగ్గర వీరు మీడియాతో మాట్లాడినారు. పచ్చవ పిచ్చయ్య మనుమడు పచ్చన వెంకటేశ్వర్లు కాగా గుదే బసవయ్య మనమరాలిగా సునీతకు వారసత్వంగా వచ్చిందని ఈ రెండు కుటుంబాలకు చెందిన భూమిని మక్కెన అంకయ్య కుటుంబానికి ఏ రకంగా వచ్చింది అధికారులు విచారించాలన్నారు. మేము సెప్టెంబర్ 2వ తేదీన కనిగిరి ఆర్డీవో గారికి, తహశీల్దారు వారికి, సెప్టెంబర్ 29న జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదులు ఇచ్చామని, మా ఫిర్యాదులు పట్టించుకోకుండా మక్కెన సుజాత మా తర్వాత మాపై ఇచ్చిన ఫిర్యాదుకు నూకు నోటీసులు ఇచ్చారని, ఆ నోటీసులకు మేము మా దగ్గర ఉన్న ఆధారాలతో సహా జవాబు ఇచ్చామని తెలిపారు. తిరిగి మళ్లీ ఈ నెల 6వ తేదీ కలెక్టరు ఎస్పీ గార్లకు మేము ఫిర్యాదులు చేస్తే మళ్లీ మక్కెన సుజాత మాపై ఆర్జీ పెట్టిందని వాళ్లు పెట్టిన ఆర్టీకి మాకు మళ్లీ నోటీసు ఇచ్చారని మేము. పెట్టినటువంటి ఆర్టీలు ఏమైనాయని, ఎందుకు వారికి నోటీసులు పంపలేదని, ఎవరు ఎవర్ని ప్రలోభ పెడుతున్నారు. అర్థం చేసుకోవాలని కోరారు. అధికారులకు మేము డబ్బులు ఇచ్చి పనిచేయించుకుంటే మేము పెట్టిన అర్జీలకు మర్కెక సుజాతకు నోటీసు





ఇవ్వాలి కదా అని ప్రశ్నించారు. గత మూడు రోజులుగా నపై తప్పుడు కథనాలు రాస్తున్నారని, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీనిపై కనిగిరి పోలీసు వారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మా తండ్రికి చెందిన 7 సర్వే నెంబర్లలోని భూమిని అక్రమంగా కాజేశారని, మా దగ్గర సంబంధిత పూర్వ రికార్డులు అన్ని ఉన్నాయని, ఆక్రమదారులకు నేటికి ఎలాంటి రికార్డులు లేవని, ఉంటే అధికారులు ఎందుకు బయట పెట్టడం లేదని పేర్కొన్నారు. మక్కెన అంజయ్య కుటుంబానికి నూ పెద్దలు, మేము ఎలాంటి విక్రయాలు చేయలేదని మేము వ్రాసి ఇచ్చిన రికార్డు ఉంటే వారి పూర్వీకులకు సంబంధించిన హక్కు రికార్డులు ఉన్న అధికారుల ముందు విచారణకు తీసుకు వస్తే మేము ఆ భూములను వదిలేస్తామన్నారు. ఎలాంటి రికార్డులు లేకుండా కొంత మంది దళారులు రాజకీయ నాయకులను అడ్డంపెట్టుకొని మా భూములను కాజేయాలని చూస్తే మేము న్యాయ పోరాటానికి వెనుకాడేది లేదన్నారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారం మానుకోకుంటే చట్ట పరంగా సమస్యలు ఎదుర్కొవాల్సి వస్తుందని తెలిపారు.

# తుఫాన్ కారణంగా భద్రత ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

**గాయత్రి వార్తలు:**






మొంత తుఫాన్ కి ముందస్తు చర్యలలో భాగంగా పొన్నలూరు మండలంలోని పాలేరు వాగు దగ్గర లో పరుచురివారి పాలెం, కల్లూరి వారి పాలెం మధ్యలో గల పాలేరు వాగు ఆదివారం పొన్నలూరు మండల స్పెషల్ ఆఫీసర్ స్పెషల్ ఆఫీసర్ సువార్తమ్మ ,ఎంపీడీఓ సుజాతా పరిశీలించారు. నీటిపారుదల ఎక్కువగా ఉండటం వలన అటు వైపు గా గ్రామ ప్రజలు వాగు దాటకుండా ఉండేందుకు జెసిబి ద్వారా చిల్ల చెట్లు తో కంచె వేయటం జరిగింది. అదేవిదంగా అగ్రహారం, కోటపాడు మధ్యలో గల పాలేరు వాగు వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎలాంటి అవంచినియా సంఘటనలు జరగకుండా ఉండే విదంగా వాగు వద్ద సచివాలయ ఉద్యోగస్తులను, పోలీస్ వారిని డ్యూటీ వేయటం వేసినట్లు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయి

- కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల
- ఈనెల 28 తేదీన మంత్రి పొంగులేటి శ్రీనన్న జన్మదిన వేడుకలను ఘనంగా జరపాలి-కొత్వాల

**గాయత్రి వార్తలు:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పాల్వంచ అయ్యప్ప నగర్ లోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న,కొత్వాల మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా,రైతు రుణమాఫీ,సన్నధాన్యానికి క్వింటాకు 500 రూ//బోనస్,రైతు బీమా,వంటి పథకాలు మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం,200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, సబ్సిడీ ధరలపై గ్యాస్ పంపిణీ, ఉచిత సన్న బియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు, తెల్ల రేషన్ కార్డుల,పంపిణీ వంటి మహత్తర పథకాలు చేపట్టిందన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇందిరమ్మ ఇళ్ళకు 5 లక్షల రూ//,భూభారతి చట్టం తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ కె దక్కిందని,కొత్వాల, అన్నారు.

**ఈ నెల 28 తేదీన మంత్రి పొంగిలేటి జన్మదిన వేడుకలను ఘనంగా జరపాలి-కొత్వాల**

ఈనెల 28 తేదీన రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన జన్మదిన వేడుకలను పాల్వంచలో ఘనంగా జరపాలని కొత్వాల అన్నారు. మండలంలోని అన్ని



పంచాయతీలలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులతో కేక్ కటింగ్ జరపాలన్నారు.మున్సిపాలిటీ పరిధిలో అన్నదానాలు నిర్వహించాలన్నారు.ఫ్లెక్సీలు కట్టించి జన్మదిన కేక్ కటింగ్ లు జరపాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం,కాపర్తి వెంకటాచారి,చింతా నాగరాజు, దారా చిరంజీవి,ఉండేటి శాంతి వర్ధన్,వై వెంకటేశ్వరరావు,షేక్ చాంద్ పాషా,డిష్ నాగేశ్వరరావు, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, కటుకూరి శేఖర్ బాబు,వాసుమల్ల సుందర్రావు,ఆవుల మధు,రవి గౌడ్, ఓల్లపల్లి రాంబాబు,గుగులోతు నందిని,భానోత్ బాలాజీ నాయక్, భూక్య ప్రసాద్,బండి నాగరాజు,పి వెంకన్న,బి అశోక్,ధర్మసోత్ చిన్న రాములు, ఉమా ప్రసాద్,సదాశివ, తెల్లం మల్లేష్,మాలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ 'ఏ'కు 42% రిజర్వేషన్ ప్రకారం సీట్ల కేటాయింపు జరగాలి సంగెపు ఎల్లన్న.

- 1820 సర్పంచ్, 808 ఎంపీటీసీ, 79 జడ్పీటీసీ స్థానాలు ఇవ్వాలని విజ్ఞప్తి

**గాయత్రి వార్తలు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు 42 శాతం రిజర్వేషన్ పెంచిన విధానంలోనే నిర్వహించాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర యూత్ గౌరవాధ్యక్షులు సంగెపు ఎల్లన్న డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సమితి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సంగం లక్ష్మణ్, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దొడ్డిపల్లి శంకర్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.ప్రస్తుతం బీసీ 'ఏ'కు 7 శాతం రిజర్వేషన్ ఉన్నా, దాన్ని 14 శాతానికి పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 13,003 స్థానాల్లో 1,820 సర్పంచ్, 5,773లో 808 ఎంపీటీసీ, 565లో 79 జడ్పీటీసీ స్థానాలు బీసీ 'ఏ'కు కేటాయించాలి అని అన్నారు.రాష్ట్ర ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి తంగళ్లపల్లి తిరుపతి మాట్లాడుతూ,బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తే అణగారిన వర్గాలు నష్టపోతాయి. కాబట్టి ఏబీడీఈ పద్ధతిలోనే రిజర్వేషన్ అమలు చేయాలి అని సూచించారు.జిల్లా అధ్యక్షుడు సంగం లక్ష్మణ్ మాట్లాడుతూ,రజకులు



12 గంటలు కష్టపడి పనిచేస్తున్నప్పటికీ ప్రభుత్వం వారిని కార్మికులుగా గుర్తించడం లేదు. వెంటనే గుర్తించి సదుపాయాలు కల్పించాలి" అని కోరారు.కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు కంచర్ల కొమురయ్య, ఉపాధ్యక్షులు కోలిపాక రమేష్, కార్యదర్శి తాడూరి శంకర్, ప్రచార కార్యదర్శి రాసమల్ల కుమార్, కోశాధికారి నస్పూరి అంకన్న, మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి చంద్రమౌళితో పాటు పారెపల్లి మల్లయ్య, మొగుల్ల రాజయ్య, గంగిపల్లి ఎల్లయ్య, పస్పునూటి కుమారస్వామి, గుమ్మడి అంకుశ్, ముప్పు రాజమల్లు, అన్నారపు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న : వైయస్సార్సీపి ఇంచార్జి బుర్రా మధుసూదన్ యాదవ్

**గాయత్రి వార్తలు:** మండలం లోని సాలిపేట గ్రామంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో భాగంగా ఆదివారం మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వెనక్కి తగ్గేదాకా వైయస్సార్సీపి పోరాడుతుందని ఈ సందర్భంగా తెలియ జేస్తున్నాను అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుకు అప్పజెబుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని, మాజీ సీఎం వైయస్ జగన్ నిర్మించిన 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రభుత్వ రంగంలోనే కొనసాగాలనే డిమాండ్ పై ప్రజల్లోనూ చైతన్యం తీసుకురావాలని వైయస్సార్సీపీ సంకల్పించింది. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయంపై ప్రజల్లో పెల్లుబుకుతున్న ఆందోళనను ప్రజల అభిప్రాయంగా సంతకాల రూపంలో రాష్ట్ర గవర్నర్‌కి సమర్పించడం జరుగుతుంది అన్నారు. నియోజకవర్గంలో శాంతి భద్రతలు నానాటికి దిగజారి పోతున్నాయని ఎమ్మెల్యే అవినీతిలో కూరుకుపోయి రేషన్ బియ్యం దందా, ఇసుక మట్టి మాఫియా, నకిలీ మద్యం, పేకాట శిబిరాలు తన అనుచరులతో నిర్వహిస్తూ కమిషనులు దన్నుకోవడం సరిపోతుందని అన్నారు. నియోజకవర్గంలో సంక్షేమ అభివృద్ధి కొరవడిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అశేషంగా గ్రామ ప్రజలు పాల్గొని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ సంతకాలు చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పులి రమేష్,



వైస్ ఎంపీపీ మోరబోయిన శ్రీరాములు, మండల ఉపాధ్యక్షులు చాసల బాలాజీ, కాట్రగడ్డ వెంకట్రావు, తోకల కొండయ్య, గణేశం గంగిరెడ్డి, ముప్పవరపు కిషోర్, బిల్లా రమణయ్య,కంప రాజు సాంబశివరాజు, రషీద్, గొర్ల రమేష్, ఈర్ల వెంకటేశ్వర్లు, కాపులూరి సుబ్బరాయుడు, కాపులూరి మధు, నక్కల రామకృష్ణ, కంచర్ల మాధవ, నక్కల శరత్, దేవ్ కుమార్, తాటిపర్తి రమేష్, సన్నిబోయిన రామ్మూర్తి, వెంకట కృష్ణయ్య, ఎందేటి సుబ్బారావు, సన్నె బోయిన శ్రీరామ్ మూర్తి, సన్నె బోయిన రాజశేఖర్, సన్నె బోయిన శ్రీను, శ్రీను, బాలాజీ, మనోహర్, ఎందేటి రమేష్, శ్రీనాథ్, కే సుధాకర్, చిన్న రాముడు, వెంకట శేషయ్య, ఏడుకొండలు, నాగేశ్వరరావు, వేల్పుల రామారావు, బి నరేంద్ర, యేసు, ఏలూరు రమేష్, ఎర్రగర్ల నరసింహారావు, తల్లపనేని గోపి, అప్పనబోయిన రాజేష్, కాపులూరి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# 16వ వార్డు మాజీ కౌన్సిలర్ సుంకరి రంగన్న జన్మదినం

- జన్మదిన వేడుకలు జరుపుకున్న బిజెపి నాయకులు

**గాయత్రి వార్తలు:** ఆర్మూర్ లో మాజీ కౌన్సిలర్ రంగన్న ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉండి ప్రజలు సేవలు అందిస్తూ ప్రజలకు మరియు కాలనీవాసులకు ఎలాంటి అవసరం ఉన్న ఉండి ప్రజలకు సేవలు నిర్వహిస్తున్నారు. కౌన్సిలర్ కు సమయం అనకుండా ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారు. బిజెపి నాయకులు ముఖ్య అతిథి పల్లె గంగారెడ్డి, న్యాయవాది భూపతిరెడ్డి, ఆకుల శ్రీనివాస్, మందుల బాలు, విజయ్ ఆనంద్, కలిగోట ప్రశాంత్, జాకీర్, ప్రదీప్, సురేష్, సంతోష్, బూత్ సభ్యులు కార్యకర్తలు సుంకరి రంగన్న జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# మొంథా తుఫాను కారణంగా పాఠశాలలు మూడు రోజులు సెలవు : ఎంఈఓ వెంకట సుబ్బారావు

**కనిగిరి : గాయత్రి వార్తలు:** మొంథా తుఫాను ప్రభావం కారణంగా కనిగిరి మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల విద్యాశాఖ అధికారి సుబ్బారావు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆదేశాలనుసారం 27,28,29 మూడు రోజులపాటు మండలంలోని అన్ని పాఠశాలలు సెలవు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులపాటు పాఠశాలలోని ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా విధులకు హాజరై ఆయా గ్రామాల్లో సహాయ చర్యల్లో పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.విద్యార్థిని విద్యార్థులు ఎక్కడికి బయటికి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉండాలన్నారు. తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల ఈ మూడు రోజులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మూడు రోజులపాటు విద్యార్థిని విద్యార్థులను తల్లితండ్రులు ఎటు వెళ్లనియకుండా జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.



# మొంథా తుఫాను కారణంగా భైరవకోనకు ప్రజలు రాకండి : సీఐ భీమా నాయక్

ప్రకాశం జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పర్యాటకేంద్రమైన సిఎస్పురం మండలంలోని భైరవకోన కు తుఫాను కారణంగా భైరవకోనకు భక్తులు పర్యాటకులు రావద్దని పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ సూచించారు వాతావరణ శాఖ జారీ చేసిన మొంథా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ప్రకాశం జిల్లాకి కూడా తుఫాను ప్రభావం ఉండటంతో కార్తీకమాస పవిత్ర స్నానాలు ఆచరించే భక్తులు రేపు అనగా 27.10.2025 కార్తీక మాసం వచ్చే పర్యాటకులు భక్తులు అంతేకాక గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా భైరవకోనని జలపాతం మరియు నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటం వలన అక్కడ కూడా స్నానం కొరకు దిగవద్దని మరియు భైరవకోన వచ్చే దారిలో కల్వర్టు వద్ద నీరు అధికంగా ప్రవహిస్తుందని భక్తులకు విజ్ఞప్తి. కావున భక్తులందరూ పోలీసు వారి విజ్ఞప్తిని గమనించి రేపు కార్తీక సోమవారం భైరవకోనకు రావద్దని కోరుచున్నాము.



# అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన స్పెషల్ ఆఫీసర్



**పొన్నలూరు :గాయత్రి వార్తలు:** మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల స్పెషల్ ఆఫీసర్ సువార్త అధ్యక్షతన మొంథా తుపాన్ ముందస్తు జాగ్రత్త చర్యలపై మండలస్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో రక్షణ కేంద్రాల పరిశుభ్రత, తాగునీటి సరఫరా, సూపర్ క్లోరినేషన్ తప్పనిసరిగా చేయాలని అన్నారు. ప్రతిరోజు గ్రామాల్లో పర్యటించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలపాలని సూచించారు. విపత్తులపై అవగాహన నిర్వహించి ప్రజలలో భయాన్ని పోగొట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుజాత, డిప్యూటీ తాసిల్దార్ స్రవంతి, సుబ్రహ్మణ్యం ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ కొట్టే సాయికి శుభాకాంక్షలు

-బీజేపీ ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.వి. అమర్‌నాథ్

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : మునిరత్నం**

దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్‌గా కొట్టే సాయి ప్రసాద్ ఆదివారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, బీజేపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు సమంచి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కొట్టే సాయి ప్రసాద్ ని, సభ్యులు పగడాల మురళిని, ప్రత్యేక ఆహ్వానితురాలు చాగణం శైలజని బీజేపీ ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.వి. అమర్‌నాథ్ మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.

